# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,

నెం .ఇ3/797(01)/2026-డిపిటిఓ(పల్నాడు) పల్నాడు, తేది: 22.01.2026.

**టెండరు ప్రకటన**

పల్నాడు జిల్లా నందలి డిపో/యూనిట్ల లో క్రింద కనపరచిన అవుట్ సోర్సింగ్ ద్వారా కాంట్రాక్టులు చేపట్టుటకు ఆసక్తి గల కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరడమైనది.

**పనివివరములు:**

| క్రమ సంఖ్య | నిర్వహించవలసిన పని | డిపో | కావలిసిన పనివారి సంఖ్య | కనీస నెలవారీ పనివిలువ రూ. (7% ప్రోఫిట్ మార్జిన్ తో కలిపి) PF కోడ్ ఉన్నవారు | EMD మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| 1 | ఏ.సి. బస్సులకు అటెండర్ లను సరఫరా చేయుట | చిలకలూరిపేట | అన్ స్కిల్డ్-3 | 46,212/- | 28,000/- |
| 2 | సత్తెనపల్లి, పెదకూరపాడు మరియు అమరావతి ల నందు బస్సు స్టేషన్ ల నిర్వహణ | సత్తెనపల్లి | 7( సత్తెనపల్లి-3, అమరావతి-3, పెదకూరపాడు-1) | 1,07,828/- | 65,000/- |
| 3 | గ్యారేజీ నందు స్వీపింగ్ పనులు నిర్వహణ | మాచర్ల | అన్ స్కిల్డ్-3 | 46,212/- | 28,000/- |
| 4 | గ్యారేజీ నందు అసిస్టెంట్ మెకానిక్ లను సరఫరా చేయుట | మాచర్ల | సెమి స్కిల్డ్-12 | 2,18,388/- | 1,32,000/- |
| 5 | బస్ స్టేషన్లో టాయిలెట్స్ నిర్వహణ | చిలకలూరిపేట | కాంట్రాక్టర్ చే కార్పోరేషన్ కు లైసెన్సు ఫీజు చెల్లింపు ప్రాతిపదికన | | 15,000/- |
| 6 | బస్ స్టేషన్లో టాయిలెట్స్ నిర్వహణ | వినుకొండ | కాంట్రాక్టర్ చే కార్పోరేషన్ కు లైసెన్సు ఫీజు చెల్లింపు ప్రాతిపదికన | | 15,000/- |

(PTO)

Scanned with OKEN Scanner

**టెండర్ నియమ నిబంధనలు:**

1. పని వివరములు టెండరు ఫారములో ఇవ్వబడినవి.

2. నిర్దేశించబడిన పనులకు విడివిడిగా టెండరు ఫారములు దాఖలు చేయవలెను.

3. టెండరు దరఖాస్తులు పల్నాడు జిల్లాలోని అన్ని డిపో మేనేజర్ల కార్యాలయములలో తేది. 23.01.2026 నుండి తేది. 04.02.2026 వరకు అన్నీ ఆఫీసు పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పొందవచ్చు. టెండరు ఫారము ఒక్కొంటికి రూ. 750/- + 18% జి.ఎస్.టి అనగా మొత్తం రూ. 885/- లు.

4. నిర్ణయించిన ధరావత్తు సొమ్మును " **ఎకౌంట్స్ ఆఫీసరు, ఏ.పి.పి.టి.డి., పల్నాడు**" వారి పేర డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి అన్ని విధములా పూర్తి చేసిన టెండరు ఫారమునకు జత పరిచి, సీలు చేసిన టెండరు ఫారాలను తేది. 05.02.2026 మధ్యాహ్నం 2:00 గంటల లోపల జిల్లా ప్రజా రవాణా అధికారి, పల్నాడు వారి కార్యాలయములో ఏర్పాటు చేసిన టెండరు పెట్టెలో వేయాలి. సదరు సీలు చేసిన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరువడం జరుగుతుంది.

5. PF, ESI కోడ్ నంబర్లు కలిగియున్న కాంట్రాక్టర్లు తాము జమచేయబోయే PF, EDLIF, ESI మినహాయింపులు మరియు తమ లాభమును (7%) పరిగణన లోనికి తీసుకొని తాము ఏర్పాటు చేయబోయే వారికి పారితోషికమును ఒక్కొక్కరికి (Unskilled) నెలకు రూ.15,404/-, (Semi- skilled) నెలకు రూ.18,199/-తగ్గకుండా టెండరు నందు కోట్ చేయవలెను.

6. టెండరుదారుడు నెలసరి కనీస వేతనములను మరియు 7% ప్రాఫిట్ మార్జిన్ ను పరిగణన లోనికి తీసుకొని కావలిసిన రుసుమును టెండరు ఫారము నందు కోట్ చేయవలెను. కాంట్రాక్టర్లు టెండరు నోటీసు నందు తెలియపరిచిన నెలసరి కనీస రుసుము కంటే తక్కువ కోట్ చేసిన యెడల, సదరు టెండరు తిరస్కరించబడును. కాంట్రాక్ట్ నిర్ణీత కాల వ్యవధి నందు కనీస వేతనం పెరిగిన సందర్భంలో, పెరిగిన వేతనానికి అనుగుణము గా చెల్లించవలిసిన PF, ESI, EDLIF మొత్తాలు కార్పొరేషన్ చే చెల్లింపబడును. కానీ పెరిగిన వేతనం మీద ప్రాఫిట్ మార్జిన్ పెంచబడదు.

7. (i) లేబర్ లైసెన్స్ అండర్ (R&A) ACT, 1970, (ii) PF కోడ్ మరియు (iii) ESI కోడ్ కలిగియున్న వారిని మాత్రమే టెండర్ ప్రక్రియలో పాల్గొనడానికి అనుమతించబడును.

8.అర్హులైన టెండరు దారులు తమ పారితోషికములను సమానముగా కోట్ చేసినచో, లాటరీ ద్వారా టెండర్ కమిటి నిర్ణయిస్తుంది.

9. అర్హులైన టెండరు దారులు బస్టాండ్ నిర్వహణకు 3 నెలల పారితోషకమును మరియు టాయ్ లెట్స్ నిర్వహణకు 6 నెలల లైసెన్స్ ఫీజు మొత్తమును, ఇతర కాంట్రాక్ట్ లకు నెల పారితోషకమును సెక్యూరిటీ డిపాజిట్ గా జమచేయ వలసి ఉంటుంది.

10. విజయవంతంగా టెండరు పొందిన కాంట్రాక్టర్, తన ద్వారా పనిచేయు ప్రతి వ్యక్తి పేరు మీద రూ.10 లక్షల కంటే తక్కువ కాకుండా ప్రమాద భీమా పాలసీని పొంది, అటువంటి భీమా పాలసీని కాంట్రాక్ట్ నిర్వహించడానికి ముందు DPTO ఆఫీసు నందు సమర్పించి అగ్రిమెంటు చేసుకొనవలెను.

11. కాంట్రాక్ట్ కాల పరిమితి లో పనివారల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చును.

12. టెండరు దారులతో సంప్రదింపుల ద్వారా టెండరు కమిటీ, టెండర్లను నిర్ణయిస్తుంది. టెండరు కమిటిదే తుది నిర్ణయము.

జిల్లా ప్రజా రవాణా అధికారి
పల్నాడు/నరసరావుపేట

Scanned with OKEN Scanner